క్లుప్తంగా

కొండచిలువ కలకలం



చెన్నారావుపేట: మండలంలోని బోజేర్వు గ్రామంలో శుక్రవారం కొండచిలువ కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన ముడికె లింగన్న ఇంట్లోకి కొండచిలువ వెళ్తుండగా గమనించిన అతడి కుటుంబ సభ్యులు కేకలు వేస్తూ బయలకు వచ్చారు. గ్రామస్తులు ప్రాణభయంతో కొండచిలువను చంపేశారు. ఎవరికీ ప్రాణాపాయం చోటు చేసుకోకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కొండ చిలువను ప్రజలు ఆసక్తితో తిలకించారు.

దూడల మల్లన్న ఆలయానికి విరాళం



పర్వతగిరి: మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన కారింగుల నర్సయ్య కొమురమ్మ దూడల మల్లన్న ఆలయానికి శుక్రవారం రూ.21 వేల 116లు విరాళం అందజేశారు. అలాగే కారింగుల సాంబలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త సారంగపాణి, కొడుకులు అశోక్, రాజు రూ.20 వేల 116లు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులను కోరారు.

సహ వికాస సమితి సెక్రటరీగా ప్రణీత్



నల్లబెల్లి: సమాచార హక్కు (సహ) వికాస సమితి మండల సెక్రటరీగా మండలానికి చెందిన కనుకం ప్రణీత్‌కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై.కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రణీత్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. అవనీతి రహిత సమాజం నిర్మాణానికి సమాజంలోని ప్రతీఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు. సెక్రటరీగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

నివాళి



సంగెం: బీఆర్ఎస్ నాయకుడు, స్థానిక సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి తండ్రి చేరాలు గురువారం మృతి చెందగా ఆయన మృతదేహానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ధర్మారెడ్డి పరామర్శించారు.

గొర్రెకుంటలో..

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్‌లోని గొర్రెకుంటకు చెందిన కోల లక్ష్మీ, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి వేణుగౌడ్ మృతి చెందగా బాధిత కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. తొలుత వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ, కందుల శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, రాజు తదితరులున్నారు.

కాట్రపల్లిలో..

రాయపర్తి: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బోనగిరి సోమయ్య శుక్రవారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్‌లు గారె నర్సయ్య, లేతాకుల సుమతి యాదవరెడ్డి, గజవెల్లి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మండల శ్రీధర్, కత్తి సోమన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా పరామర్శించారు. మృతుడి కొడుకులు సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, బోనగిరి ఉప్పలయ్య కుటుంబాలను ఓదార్చారు.

గ్రానైట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు : గ్రానైట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శుక్రజువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాక్ గ్రానైట్ కంపెనీ యాజమాన్యం గత ఐదు నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. యాక్ కంపెనీ యాజమాన్యం కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తూ కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యుడు కుక్కముడి రవీందర్ పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి వివేకానంద



నర్సంపేట: సిద్ధార్థ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు



వర్ధన్నపేట : రక్తదాతకు సర్టిఫికెట్ ఇస్తున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్



పర్వతగిరి: వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సేవా సమితి సభ్యులు



గీసుకొండ: నివాళులర్పిస్తున్న కొండేటి శ్రీధర్



నల్లబెల్లిలో..



సంగెం : కుంటపల్లిలో...

నర్సంపేట: స్వామి వివేకానందుడు యువతకు స్ఫూర్తిప్రదాతగా నిలిచాడని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి ప్రతాప్ కొనియాడారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారావు అధ్యక్షతన స్వామి వివేకానంద చిత్రపటానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించగా శ్రీనివాస్, ప్రతాప్ మాట్లాడారు. పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో యువజన సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ అధ్యక్షతన స్వామి వివేకానంద చిత్రపటానికి వనప్రేమి అవార్డు గ్రహీత గోకారామస్వామి, స్వచ్ఛంద సంఘాల ప్రముఖులు సుదర్శన్‌గౌడ్, తదితరులు నివాళులర్పించారు.

బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో..

నర్సంపేట రూరల్ : మండలంలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద చిత్రపటానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పురుషోత్తం, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

వర్ధన్నపేట: పట్టణంలోని 9, 10వ వార్డుల్లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు చీటూరి రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రోగులకు మందులు పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో ఇల్లంద గ్రామంలోని పద్మశాలీ భవన్‌లో నెహ్రూ యువ కేంద్రం, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఎస్సై ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేశ్ ఖన్నా, ఎంపీటీసీ శ్రీనివాస్, తదితరులు నివాళులర్పించారు.

పర్వతగిరి: మండల కేంద్రంలోని విజడమ్ స్కూల్‌లో వివేకానందుడి చిత్రపటానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిదురాల వేణుగోపాల్, ప్రిన్సిపాల్ దేవేందర్, డైరెక్టర్ సుధార్ నివాళులర్పించారు. వేణుగోపాల్ వివేకానందుడి సాహిత్యాన్ని, జీవిత చరిత్ర పుస్తకాలు అందజేయగా రామకృష్ణ సేవా సమితి సభ్యులు హాజరయ్యారు. అన్నారంలో స్వామి వివేకానందుడి విగ్రహానికి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు చేబెల్లి మహేందర్, ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి సంతోశ్, కార్యదర్శి చెలుకలపెల్లి జంపయ్య, తదితరులు నివాళులర్పించారు. అంగన్‌వాడీ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.

గీసుకొండ: ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో వివేకానందుడి చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిటూరి అశోక్, తదితరులు నివాళులర్పించి మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌లో వివేకానందుడి చిత్రపటానికి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు.

నల్లబెల్లి: మండల కేంద్రంలో స్వామి వివేకానందుడి విగ్రహానికి విశ్వహిందూ పరిషత్ బాధ్యుడు మార్కండేయ, నాయకులు నివాళులర్పించారు.

ఖానాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శేషాచారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సదానందం, తదితరులు నివాళులర్పించారు. ధర్మారావుపేటలో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి ఎంపీటీసీ విజాకర్‌రావు, అసోసియేషన్ బాధ్యులు పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు.

సంగెం: మండల కేంద్రంలో స్వామి వివేకాంద చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి యాదవ్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కుంటపల్లిలో వివేకానందుడి చిత్రపటానికి ఎంపీపీ కళావతి, సర్పంచ్ కావటి వెంకటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 'పవకులు రక్తదానం చేశారు.

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని వివేకనందుడి విగ్రహానికి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, జాగృతి విద్యానికేతన్ చిన్నారుల ఆధ్వర్యంలో, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు.

దుగ్గొండి: మండల కేంద్రంలో వివేకానందుడి విగ్రహానికి వివేకానంద గ్రాడ్యుయేషన్ అధ్యక్షుడు , అసిస్టెంట్ ప్రొఫెసర్ పెంచాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.



ఖానాపురం: కేక్ కట్ చేస్తున్న యూత్ బాధ్యులు



చెన్నారావుపేటలో..



దుగ్గొండిలో..

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేట: సంత్ సేవాలాల్ జయంతి రోజున సెలవు ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని గోర్ సేన డివిజన్ అధ్యక్షుడు భూక్య మత్యరాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పట్టణంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మత్యరాథోడ్ మాట్లాడారు. పట్టణంలోని సేవాలాల్ మహారాజ్ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గోర్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ కిషన్, నాయకులు దస్రునాయక్, లక్ష్మణ్‌నాయక్, గోపాల్‌నాయక్, శోభన్‌నాయక్, రాహుల్‌నాయక్, కిషన్‌నాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేట: విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్ ఆధ్వర్యంలోని బృందం ఆర్డీఓ కార్యాలయ అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం రమేశ్ మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్ విడుదల చేయడంతోపాటు సంక్షేమ గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని, నిధులు మంజూరు చేసి ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి చొరవ చూపాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ టెట్ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, హరినాథ్, శివకుమార్, బన్నీ, హర్షిత్, విజయ్‌కుమార్, అనిల్, ఉషాకిరణ్ పాల్గొన్నారు.

టీఎన్జీఓల సంఘం కార్యవర్గం ఎన్నిక



టీఎన్జీఓల సంఘం కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ఉద్యోగులు, నాయకులు

గీసుకొండ: స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో సంగెం (తాలూకా) యూనిట్ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలకుర్తి సదానందం వివరాలు తెలిపారు. అధ్యక్షుడిగా ఎ.కిరణ్, కార్యదర్శిగా సతీశ్, కోశాధికారిగా శ్రీధర్, ఉపాధ్యక్షులుగా అర్జున్, కిరణ్, సత్యరాజ్, సతీశ్, కళ్యాణి, శాలిని, సంయుక్త కార్యదర్శులుగా షుక్రు మియా, సందీప్, ప్రేమ్‌సాగర్, సాంబయ్య, స్వరూప, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రవీందర్, రంజిత్, ఎల్లయ్య, ప్రచార కార్యదర్శిగా శంకర్, పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

తొర్రూరు రూరల్: పాలకుర్తి నియోజకవర్గంలోని అయా గ్రామాల్లో కొనసాగుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటిని త్వరగా పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి సూచించారు. మండలంలోని మిషన్ భగీరథ భవనంలో విద్యారంగం, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఇళ్ల నిర్మాణాలు, మున్సిపాలిటీలో రోడ్లు, ఇతర పనులు, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో డీసీసీబీ డైరెక్టర్ హరిప్రసాద్‌రావు, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

రేపు గోదా రంగనాయక స్వామి కల్యాణం

నర్సంపేట : పట్టణంలోని భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో రేపు (14న) సాయంత్రం 7 గంటలకు శ్రీగోదా రంగనాయకస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన అర్చకుడు ముడుంబై రామానుజాచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నారావుపేట: మండలంలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆ శాఖ నర్సంపేట డీఈ భిక్షపతి, చెన్నారావుపేట ఏఈ జోగానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెక్కొండ 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలలో మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఐదు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

దుప్పట్ల పంపిణీ

తొర్రూరు రూరల్: రెడ్‌క్రాస్ సొసైటీ తొర్రూరు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, దోమతెరలు, ఇతర వస్తువులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు కుందూరు రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలతోపాటు అందరు ముందుకు రావాలని అన్నారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తమ్మెర విశేశ్వర్‌రావు, రేగూరి వెంకన్న, వెంకట్‌రెడ్డి, వీరభద్రారావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కొమురయ్య

నల్లబెల్లి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని స్వాతంత్ర్య సమరయోధుడు నాగెల్లి కొమురయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు నిర్వహించనున్న మండల స్థాయి క్రీడోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఓంకార్ సేవలను కొనియాడారు. తొలుత మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ చిత్రపటానికి కొంరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దామ సాంబయ్య, కుసుంబ బాబురావు, నాగరాజు, కోర్నేల్ పాల్గొన్నారు.

పర్వతారోహకుడికి అభినందనలు

- 5895 మీటర్ల ఎత్తుకు చేరుకున్న సతీశ్



పర్వతంపై సతీశ్

చెన్నారావుపేట: మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ఇళ్ల కోమల-సమ్మయ్య దంపతుల చిన్న కొడుకు ప్రముఖ పర్వతారోహకుడు సతీశ్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన ఆఫ్రికా ఖండంలోని అత్యంత ఎత్తైన పర్వతాన్ని శుక్రవారం అధిరోహించి మండల, జిల్లా కీర్తిని ఇనుమడింపజేశాడు. సతీశ్ ఆఫ్రికాలోని ఓ కంపెనీలో జియాలిజిస్ట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. గతేడాది 5364 మీటర్ల ఎత్తులో ఉన్న మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంపును అధిరోహించాడు. ఈనెల 8న కిలిమంజారో పర్వతం మీదికి ఎక్కడం ప్రారంభించిన సతీశ్ నాలుగు రోజులు శ్రమించి శుక్రవారం నాడు 5895 మీటర్లు (19341 అడుగులు) ఎత్తు పర్వతంపైకి చేరుకుని జయకేతనం ఎగరేశాడు. సతీశ్ గతంలో బంగి జంప్, ప్రయాణిస్తున్న విమానం నుంచి ప్యారాచూట్ జంప్, తదితరాలతో యువతకు స్ఫూర్తినిచ్చాడు. సతీశ్‌ను, అతడి తల్లిదండ్రులను గ్రామస్తులు అభినందించారు.

ఇంటింటికీ అక్షింతల పంపిణీ



నల్లబెల్లి: ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు



ఖానాపురం : శోభాయాత్రలో కమిటీ బాధ్యులు



గీసుకొండ : అక్షింతలకు పూజ చేస్తున్న భక్తులు

నల్లబెల్లి: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సంచాలన సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటికీ శుక్రవారం పంపిణీ చేశారు. తొలుత అక్షింతలతో ఆంజనేయస్వామి ఆలయం వరకు శోభయత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం 20 బృందాలుగా ఏర్పాడి మేళతాళాలతో ఇంటింటికీ అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నానబోయిన రాజారాం, అర్చకులు కొండ కృష్ణస్వామి, శ్రీనివాస శర్మ, ట్రస్టు మండల కమిటీ బాధ్యుడు మార్త మార్కండేయ, సభ్యులు తడుక వినయ్, సుదగాని ప్రమోద్, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, సట్ల శ్రీనివాస్ గౌడ్, తడుక వినయ్, నాగెల్లి శ్రీనివాస్, పాండవుల రాంబాబు, బత్తిని మహేశ్ పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని బుధరావుపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, పగడాల రాంనర్సింహారెడ్డి, ఎలంశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తులతోపాటు అక్షింతలను తీసుకుని గ్రామంలో డప్పుచప్పుల్ల నడుమ శోభాయాత్ర నిర్వహించారు.

చెన్నారావుపేట: మండలంలోని గొల్లపల్లిలో హనుమాన్ గ్రామ కమిటీ సభ్యులు అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. తొలుత అక్షింతలను హనుమాన్ ఆలయానికి తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం డప్పుచప్పుళ్లతో ఇంటింటికీ వెళ్లి అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు రమేశ్, ఉపసర్పంచ్ గుగులోతు సుజాత, రాంచందర్, వార్డు సభ్యులు గుగులోతు రమేశ్, రాణి అశోక్, సతీశ్, దేవేందర్, సురేశ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: మండలంలోని ఎలుకుర్తి హవేలీలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి, శాయంపేట హవేలి శ్రీఆదిలక్ష్మీ సమేత పాంచాలరాయ స్వామి ఆలయాల్లో అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలకు పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, సర్పంచ్ రాజబోయిన రజిత భిక్షపతి, ఉపసర్పంచ్ గాలి అరుణ,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత మిర్చి రైతులను ఆదుకోండి



దుగ్గొండి : పంటలను పరిశీలిస్తున్న నాయకులు

నల్లబెల్లి: పంట నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలోని ఆ పార్టీ ప్రతినిధుల బృందం మండలంలోని రంగాపురం, రేలకుంట, నందిగ్రామ గ్రామాల్లో తెగుళ్ల బారిన పడి ఎండిపోయిన మిర్చి తోటలను శుక్రవారం పరిశీలించింది. పలువురు రైతులు బీఆర్ఎస్ బృందానికి గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం సారంగపాణి మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. మిర్చి రైతులు పెట్టుబడుల కోసం చేసిన అప్పులు కూడా తీర్చలేని దుస్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటివరకు దెబ్బతిన్న పంటలను పరిశీలించలేదని మండిపడ్డారు. బాధిత మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సిద్దురి రత్నాకర్‌రావు, చీకటి ప్రకాశ్, ఎంపీటీసీ రవీందర్‌రావు, నాయకులు పాలెపు రాజేశ్వర్‌రావు, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, మాలోత్ ప్రతాప్ సింగ్, ఇంగ్లీ శివాజీ, ఎల్లబోయిన రాంబాబు, కందకట్ల వెంకటేశ్వర్లు, నాగంపల్లి కిరణ్ కుమార్, జూలూరి అశోక్ రావు, జెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని తిమ్మంపేటలో తెగుళ్లతో దెబ్బతిన్న మిర్చి తోటలను బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోటకూరి రాజు మాట్లాడారు. అనేక రకాల తెగుళ్లతో మిర్చి రైతులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.

జాతర నిర్వహణలో కమిటీ కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ హతిరామ్

చెన్నారావుపేట: మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి జాతరను విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ కమిటీ కీలకమని సీఐ హతిరామ్ స్పష్టం చేశారు. ఆ గ్రామంలో ఆలయ కమిటీతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజులపాటు జరగనున్న జాతర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు తాగునీటి, బారికేడ్ల, ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్, ఎస్సై పస్తం శ్రీనివాస్, మల్లం సాగర్, చీకటి రాజు, సాదబోయిన అశోక్, చిందం కుమార్, రవి, బూడిద వెంకటేశ్వర్లు, రాకం వేణు, రాజు, ప్రభాకర్, కనుగుల వేణు, తదితరులు పాల్గొన్నారు.